## క్యాచ్ మిస్ చేసిన రోహిత్.. అక్షర్‌కు త్రుటిలో చేజారిన హ్యాట్రిక్..

దుబాయ్ వేదికగా భారత్, బంగ్లా మ్యాచ్

సులువైన క్యాచ్ మిస్ చేసిన కెప్టెన్ రోహిత్ శర్మ

అక్షర్‌కు ఛాంపియన్స్ ట్రోఫీలో హ్యాట్రిక్ రికార్డు మిస్


భారత ఫీల్డర్ల తప్పిదాలతో కోలుకున్న బంగ్లాదేశ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత జట్టు తన తొలి మ్యాచ్ ను దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్ తో ఆడుతున్న విషయం తెలిసిందే. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేస్తున్న బంగ్లాకు భారత బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో చుక్కలు చూపించారు. దాంతో ఆ జట్టు మొదటి రెండు ఓవర్లలోనే కేవలం రెండు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. షమీ, రాణా తమ తొలి ఓవర్లలోనే వికెట్లు తీశారు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ 9వ ఓవర్‌ను స్పిన్నర్ అక్షర్ పటేల్ వేశాడు. రెండో బంతికే ఓపెనర్ తంజిద్ (25)ను పెవిలియన్ కి పంపించాడు. ఆ తర్వాతి బంతికే ముష్ఫీకర్ (0)ను ఔట్ చేశాడు. దాంతో నాలుగో బంతికి అక్షర్ హ్యాట్రిక్ మీద ఉన్నాడు. క్రీజులోకి వచ్చిన కొత్త బ్యాటర్ జాకర్ అలీ ఆ బంతిని ఎదుర్కొన్నాడు. అయితే, ఆ బంతి భారీ ఎడ్జ్ తీసుకుని స్లిప్‌లో ఉన్న రోహిత్ శర్మ చేతుల్లో పడింది. అతడు కూడా బంతిని అందుకొన్నట్లే కనిపించాడు. కానీ, చివరి క్షణంలో బంతి హిట్‌మ్యాన్ చేతిలోంచి జారిపో యింది. దీంతో అక్షర్ హ్యాట్రిక్ మిస్ అయిపో యింది. ఆ తర్వాత తాను చేసిన పొరపాటుకు బౌలర్ కి రోహిత్ సారీ చెప్పాడు. ఆ తర్వాత కూడా భారత ఫీల్డర్లు వరుస తప్పిదాలు చేశారు. దాంతో కోలుకున్న బంగ్లా 39/5 దశ నుంచి 189/5 కు చేరింది. ఆ జట్టు బ్యాటర్లు హృదయ్ (85), జాకర్ అలీ (68) అర్ధ శతకాలతో ఆరో వికెట్ కు ఏకంగా 154 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రస్తుతం క్రీజులో తౌహిద్ హృదయ్ (86), రిషద్ హుస్సేన్ (0) ఉండగా... బంగ్లాదేశ్ స్కోరు 192/6 (44 ఓవర్లు)

## భారత బౌలర్ల నిర్లక్ష్యం.. తడబడి నిలబడిన బంగ్లాదేశ్





**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ లో టీమిండియా నిర్లక్ష్యంతో మూల్యం చెల్లించుకుంది. బంగ్లాదేశ్ తో జరుగుతున్న ఈ మ్యాచ్ లో అనవసర తప్పిదాలతో ప్రత్యర్థి బంగ్లాను కోలుకునేలా చేసింది. దీంతో మొదట బ్యాటింగ్ చేస్తున్న బంగ్లాదేశ్ తడబడి నిలబడింది. ప్రస్తుతం 40 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. క్రీజ్ లో జేకర్ అలీ (60), హృదయ్ (70) ఉన్నారు. మరో 10 ఓవర్లలో 80 పరుగులు చేసి భారత్ ముందు డీసెంట్ టోటల్ ఉంచాలని బంగ్లా ప్రయత్నాలు చేస్తుంది.

**నిలబెట్టిన జేకర్, హృదయ్:**
టాస్ ఓడినా భారత్ బౌలింగ్ లో దుమ్ము లేపింది. 35 పరుగులకే 5 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ను చావు దెబ్బ కొట్టింది. ఈ దశలో జట్టును ఆదుకునే బాధ్యతను జేకర్ అలీ, హృదయ్ తీసుకున్నారు. వీరిద్దరూ ఆచితూచి ఆడుతూ బంగ్లా స్కోర్ కార్డును ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఇద్దరూ 100 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో పాటు తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు.

ప్రస్తుతం వీరిద్దరూ 190 బంతుల్లో 130 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ మ్యాచ్ లో ఫీల్డింగ్ లోపాలతో భారత్.. బంగ్లాను గట్టెక్కించింది. 0 పరుగుల వద్ద జెకర్ అలీ ఇచ్చిన ఈజీ క్యాచ్ ను రోహిత్ వదిలేశాడు. రాహుల్ ఈజీ స్టంపింగ్ మిస్ చేయగా.. హార్దిక్ చేతిలోకి వచ్చిన క్యాచ్ ను నేలపాలు చేశాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్, షమీ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. హర్షిత్ రాణాకు ఒక వికెట్ దక్కింది.

## షకీబ్ ఎక్కడ..? బంగ్లా జట్టులో వెటరన్ ప్లేయర్ ఎందుకు లేరు..?





**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ గడ్డపై బంగ్లాదేశ్ బ్యాటర్లు తడబడుతున్న తీరు చూస్తుంటే.. జట్టులో సీనియర్ ఎంత అవసరమో స్పష్టమవుతోంది. ఆట ప్రారంభమైన మొదటి గంటలోనే బంగ్లాదేశ్ సగం వికెట్లు కోల్పోయింది. బంగ్లా ప్రీమియర్ లీగులో వందల కొద్దీ పరుగులు చేసిన బంగ్లా క్రికెటర్లు.. దుబాయ్ గడ్డపై తేలిపోయారు. భారత బౌలర్లను ఎదుర్కోలేక పెవిలియన్ బాట పట్టారు.
ఆ సమయంలో బంగ్లా జట్టులో వెటరన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ ఉంటే బాగుండేదన్న మాటలు వినపడుతున్నాయి. అసలు షకీబ్ ఎక్కడ..? అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి ఎందుకు ఎంపిక చేయలేదు..? అన్న ప్రశ్నలు తెరమీదకు వస్తున్నాయి. ఏ ఐసీసీ టోర్నీ తీసుకున్నా.. బంగ్లా జట్టులో షకీబ్ కీలక ప్లేయర్. బౌలింగ్, బ్యాటింగ్ రెండు విభాగాల్లోనూ రాణించేవాడు. బ్యాటింగ్‌లో భారీ ఇన్నింగ్స్‌లు ఆడిన సందర్భాలు లేనప్పటికీ, బౌలింగ్‌లో అతన్ని ఎదుర్కోవడం అంత తేలికైన విషయం కాదు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నరైన షకీబ్.. వేగంగా బంతులేస్తూ దెబ్బకొట్టేవాడు. అతడు జట్టులో ఉన్నాడంటే, బంగ్లా ఆటగాళ్లు మరింత ఆత్మవిశ్వాసంతో కనిపించేవారు. అటువంటిది అతని లేని లోటు స్పష్టంగా తెలుస్తోంది.

**ఐసీసీ నిషేధం..**
బంగ్లాదేశ్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో షకీబ్ లేకపోవడానికి అసలు కారణం.. ఐసీసీ నిషేధం. అవును, ఈ వెటరన్ ఆల్‌రౌండర్ ఐసీసీ నిషేధం ఎదుర్కొంటున్నాడు. అతని బౌలింగ్ యాక్షన్ చట్టవిరుద్ధమని తేలడంతో ఐసీసీ అతనిపై ఈ చర్యలు తీసుకుంది. అతడు తన బౌలింగ్ యాక్షన్ సరైనదని నిరూపించుకునే అంతవరకూ ఈ సస్పెన్షన్ కొనసాగనుంది. పోనీ బ్యాటర్‌గా అతన్ని జట్టులోకి తీసుకుందామన్నా.. ఇటీవల కాలంలో ఈ అనుభవజ్ఞుడి బ్యాటింగ్ ఫామ్ పెద్దగా లేదు. అందువల్లే అతన్ని ఎంపిక చేయలేదు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. షకీబ్ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్టే కనిపిస్తోంది. ఇతగాడు మళ్లీ బంగ్లా జట్టులో కనిపించే దారులు లేవు. షకీబ్ మూడు ఫార్మాట్లలో 14000 పరుగులు, 700కుపైగా వికెట్లు పడగొట్టాడు.



**ప్రణీత సుభాష్ ఎలాంటి డ్రెస్ అయినా ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా చేసుకోవచ్చు**

## పెళ్లిలో నో-ఫోన్ పాలసీపై ఓపెనైన రకుల్

స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ ప్రముఖ హిందీ నిర్మాత -నటుడు జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. గోవాలో ఈ జంట వివాహం 2024లో జరిగింది. వ్యక్తిగత, రిలేషన్ షిప్ వ్యవహారంపై ఎప్పుడూ గోప్యత పాటించే రకుల్, తన వివాహం గురించిన అత్యంత మధురమైన జ్ఞాపకాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఓపెన్ గా మాట్లాడారు.తమ పెళ్లి ఎలాంటి హడావుడి లేకుండా గోప్యంగా జరిగిందని రకుల్ అన్నారు. మేం ప్రతిసారీ పెళ్లి సింపుల్ గా జరగాలని అనుకున్నాం. మాకు సౌకర్యం ఇష్టం.. కానీ మేం అతిగా విలాసాన్ని కోరుకోలేదు. ఈ క్షణాన్ని విలువైనదిగా భావిస్తాం. అందంగా నవ్వడాన్ని ఫీలవుతాం.

మేం మా పెళ్లిని ఆస్వాధించాలనుకున్నాం. ఇది మా జీవితంలోని బెస్ట్ డే వేడుక కావాలని కోరుకున్నాము. కాబట్టి, మేము నో ఫోన్ పాలసీని ప్లాన్ చేసాం. దానివల్ల మేము మా వివాహాన్ని ఆస్వాధించాలనుకున్నాం...

అని రకుల్ అన్నారు. నిజానికి ఫోటోలను లీక్ చేయడం ద్వారా హంగామా కావాలనుకోలేదు. మాకు మేమే మా పెళ్లి ఫోటోలు రివీల్ చేయాలనుకున్నామని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది. ఈ భామ తదుపరి %-%మేరే హస్బెండ్ కి బివి%-%లో కనిపించనుంది. ఈ చిత్రం ఫిబ్రవరి 22న విడుదల కానుంది. అర్జున్ కపూర్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించాడు.





**భాగ్యశ్రీ బోర్స్ యొక్క తాజా లుక్ మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com